32. దోక్త సూక్తోదితై శ్రీమాన్దేవయమంత్రివయ్యాః
33. ప్రతిష్టపవ్వాసురం ॥ ౮॥ లక్ష్మీనారాయ-
34. . ణదేవరాజప్రతిష్ఠితం। పశ్యంతాం నమదాం-
35. తం స్మరతామిష్టదాయకః। శాసనస్య నిపుని-
36. [భం] విన్నామనపండితః। కదితావద . .
37. యస్య . మంగి వజ్రరొతః॥౧౦॥
38. కస్తాం నారద వైష్ణవాం నగర తోయ . .
39. కప్రియాతాస్సురాః। నంతుం శ్రీపురు-
40. షోత్తమం ప్రభురసా వైకుంఠతోని . .
41. స్తేభువి పల్లినాంటి విషయే శ్రీతాలప[ల్లి]-
42. ంశ్రియా। యుక్తస్తిష్టతి మంత్రిదేవ రచితే ధా-
43. మ్ని ప్రమోదం భజన్॥౧౧॥

**188**

(A.R. No. B. 323 of 1931)

**Tā!lapalli, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a slab set up in front of the ruined temple of Lakshmīnārāyanasvāmi

**Kākatīya : Pratāparudradēva**

This is dated Piṅgaḷa, Chaitra śu. 15, lunar eclipse.

Damaged. Registers the grant of land for conducting worship and offerings to the god Lakshminārāyaṇa at Tā!lapalli by a individual (name lost) for the merit of an officer (name lost) of the king.

TEXT

1. పింగళ సంవత్సర చైత్ర శు ౧౫
2. స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర కాకతి-
3. య ప్రతాపరుద్రదేవ మహారాజులు
4. ప్రిథ్వీరాజ్యము సేయుచుండంగాను మ-
5. ందత్పాదపద్మోపజీవియైన . . . నా -
6. యునింగారికిం బుణ్యముగాను త్రి . . వ-
7. శగంనయంగారి కొడుకు లు రు . . నని -
8. ంగారు తాళ్లపల్లి శ్రీలక్ష్మీనారాయణ . . .

9. ళ్లకు సోమగ్రహణ పుణ్య[కాల]మ . .
10. అమదుపడి సాతు ప . . . . . . . .
11. క్షేత్రము తూర్పుర్నం బె . . . . . .
12. దేవర వ్రిత్తిచెలకల్లాను . . . . . . .
13. మాన్యమూను సర్వ్వమాన్యంగాను . .
14. ంగానిస్తిమి॥

**189**

(A.R. No. B. 324 of 1931)

**Tāḷḷapalli, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a slab set up in front of the ruined temple of Lakshmīnārāyanasvāmi

**Kākatīya : Rudradēva**

This is dated Śaka 1189, Prabhava, Vaiśākha śu. 13, Saturday, corresponding to 1267 A.D., April 8.

Damaged. Seems to register a gift of land by Dēvaparāja of Tāḍlapalli, the *Pradhāni* of Jannigadēva, who was the minister of the king, for conducting worship to an image of Lakshmīnārāyaṇa in the village. Further it records the gift of some tolls and mentions Aṁbusamudram and Kāchasamudram.

TEXT

1. ఓం శ్రీ విఘ్నేశ్వరాయనమః దానపా-
2. లనయోమ్మధ్యే దానాచ్ఛ్రేయోనుపా-
3. లనం। దానాస్స్వర్గ్గమవాప్నోతి పాలనా-
4. దచ్యుతం పదం॥ స్వస్తి శ్రీమన్మహామ-
5. ండ్డలేశ్వర కాకతియ్య పురవరాధీశ్వ-
6. రరుద్రదేవమహారాజుల రాజ్య-
7. హితుండు శ్రీమతు గండ . . . డుజ-
8. ంనిగదేవని ప్రధాని స్వస్తి శ్రీ . . . . . తాడ్లపల్లి
9. దేవపరాజు స్వస్తి శ్రీ శకవరుషంబులు
10. ౧౧౮౯ అగునేంటి ప్ర . . . . వత్సర
11. వైశాఖ శు ౧౩ శనివారమునా-
12. ండు తమతంఢ్రి . . . . . . . . . . . . . .
13. ణదేవరం దొడ్లపల్లిం బ్రతిష్ఠశేసి అమదు-
14. పడి చాతుపడ్లకు తమ . . . వ్రిత్తిలాను
15. ఇచ్చిన క్షేత్రము వెలిపొలము . . . . సె ఆ-

16. చేను ఖ ౨౨ నేల అంబు . . . ద్ర ము . .
17. న కనుమ . . . చెను మ గొస్వ . . అవా-
18. తులభంగరా . . . . పురు . . . . . జు -
19. లు తాళ్లపల్లి శ్రీలక్ష్మీనారాయణదేవర ప్ర-
20. తిష్టనాండు . . . వ్రిత్తి . . . ల . . ముకొ-
21. నీరునేల కాచసముద్రము వెనకను వ్రిత్తి
22. శ్రీమతు మార్గశ డు తాళ్లపల్లి శ్రీ-
23. లక్ష్మీ[నారా]యణ . . దేవరకు ప్రతిష్ఠనాం -
24. ఇచ్చిన . . . . . . . . బోడనిపాట . వెలిపొల-
25. ము కొ . . . . . . . పొలముమ . . గ . . . కోరు-
26. పుతాడ్ల . . . కాంపు . . కు ఇచ్చి
27. పుట్టికిబో . . సుంక . . . దన తాడ్లపల్లి
28. గానుగుల . . సుంక కు ఇచ్చె। స్వదత్తం
29. పరదత్తం . . హరేత వసుంధరా। షష్టివ్వశరు-
30. ష . . . ణి విష్టాయాం జాయతే క్రిమి॥
31. లక్ష్మీనారాయణదేవరకుంబు . . . .
32. మ పొంకలదేవపరాజు తమకు
33. లసా . . . . . . ఇచ్చి। దేవర అం-
34. గరంగ . . . . . . నకు మహా -
35. దేవి చెలశ. . . . . . . . . . వెలిపొలము
36. వేముల . . . . నఖ ౧ నీరు నేల
37. అ. . కొ . . . . . . . లో ద . మ-
38. పసపు . . . . . . లను వెలిపొలము
39. గట్టు మిందను ఖ ౧ నీరు నేల ప్రాం-
40. త కాలువను మ ౧

**190**

(A.R. No. B. 325 of 1931)

**Tummurukōṭa, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a conserved tomb-stone in the village

This is dated 1766 A.D., Vyaya, Mārgaśira, śu. 15.

Refers to the memorial stone in memory of captain James Archbell in Nabab's service, who died at the age of 29 at Tuṁvakōṭa. [*Pub. List of Inscriptions on Tombs or Monuments in the Madras residency* by J.J. Cotton. p. 228.]

TEXT

1. వ్యయనామ సంవ-
2. త్సర మార్గశిర శుద్ధ
3. 15 లు కెప్టన్ జేమ్సు అ-
4. చ్చిబెల్ అనే జాతి వా-
5. డు అజరత్ నబాబు
6. కౌలువుగా తుమ్మకో-
7. టలో వుండగా 29
8. యేట శరీర స్వస్తత-
9. గాక స్వర్గస్తుడాయె-
10. ను 1766 సం॥

## 191

(A.R. No. B. 329 of 1931)

**Tummurukōṭa, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a slab lying in front of the Hanumān temple in the village

This is dated 1755 A.D., Durmukhi, Kārttīka, śu. 5.

States that this (temple) was consecrated by Mandhapāḍu Subbayya Amin.

TEXT

1. దుర్మ్ముర్ఖి నా-
2. మ సంవ్వత్సర
3. కాత్తిర్క శు॥ ద ౫ లు ౧౭౫౫ సం॥
4. మంధపాటు
5. సుబ్బయ్య ఆ-
6. మీర్ం ప్రతిష్ఠ

## 192

(A.R. No. B. 330 of 1931)

**Tummurukōṭa, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a slab lying in a street in the village

States that the measuring rod as settled by the Kuṁphiṇivāru (the East India Company) was 33 feet long.

TEXT

1. కుంఫిణివారు నినర్గాయిం-
2. చ్చిన కొలఘుడ ప్రమారా-
3. ణం అడుగులూ
4. 33

## 193

(A.R. No. B. 331 of 1931)

**Tummurukōṭa, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a slab lying in the Vishṇu temple in the village

Records the construction of *Bhōga-maṇḍapa* by Rāmarāju China-Yallamarāju.

TEXT

1. రామరాజు
2. చిన యల్లయ-
3. రాజు కటిం-
4. చ్చిన భోగమ-
5. ండపం॥

## 194

(A.R. No. B. 332 of 1931)

**Uppalapāḍu, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On three pieces of stone lying in a field to the north of the village

**Kākatīya : Rudradēva**

This is dated Śaka . . . 3, Durmati, Kārttīka, ba . .

Damaged. Records the gift of tolls made to the temple of Chennakēśavadēva, when Gaṇḍapeṇḍāra Jannigadēva-Mahārāja was governing the country from Pānuṁgallu to Mārjavāḍi.

TEXT

1. . . . . . . శ్రీ
2. శ్వరులైన శ్రీ
3. డలేశ్వర కాకతియ్య రుద్ర . . .
4. రాజులు ఓరుంగల్లు నిజరా . . .
5. సుఖ సంఖదా వినోదంబుల
6. రాజ్యంబు సేయుచుండంగా
7. పాదపద్మో పజీవియైన పడం -

8. శ్రీమతు గండ-
9. పెండారు జన్నిగదేవ
10. మహారాజులు పానుంగ-
11. మొదలుగా .... జణవాడిదాంకా సుఖ సంకధావినో-
12. ద్యాంబు సేయుచుండి స్వస్తి శ్రీ శకవ-
13. 3 అగునేంటి దుమ్మఁణతి సంవత్సర కాత్తి[క] బ
14. దేవండ తనకు నాయురారోగ్య అ . . .
15. . . . . . . . . గాను తమ మామ . . . . . . .
16. గాను చెన్నకేశవదేవరకు అం-
17. రనకటహం వాసుల . . .
18. తముగా ఉపులు పా
19. యుగను॥ సుంకము మ-
20. . . . ఊని ఎగుదలంచి
21. పాపానంబోదురు[॥*]

## 195

(A.R. No. B. 333 of 1931)

**Veludurti, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On a slab lying near a ruined temple to the west of the village

Records the gift of land for providing offerings to the temple Raḍḍigaḍla at Śāsanapumbrōlu made in the time of Mahāmaṇḍalēśvara Kūmāra Birudum-Gāmarāju.

TEXT

1. స్వస్తి శ్రీమన్మహా-
2. మణ్డలేస్వర కుమా-
3. ర్థు బిరుదుం గామరాజు-
4. లు సాశనపుంబ్రోలిరడ్డిగ-
5. డ్లకు నివేద్యమునకు నిచ్చిన నా-
6. లుగు మడ్లు యి చెఱిచిరేని
7. గంగ్గకఱ్ఱం గవిలలం జంప్పినవా-
8. రు తమ తల్లిదంండ్రుల జం-
9. ప్పినవారు[॥*]

In characters of the 11th - 12th century A.D.

## 196

(A.R. No. B. 334 of 1931)

**Veludurti, Palnad Taluk, Guntur District, Andhra Pradesh**

On two pieces of stone lying near an old village site to the west of the village

Thi is dated Śaka 105[3], Sādhāraṇa, Phālguṇa ba. 1, Saturday, corresponding to 1131 A.D., February 15.

Damaged. Records the construction of a temple by Āki Reḍḍi, son of [Appi]reḍḍi and Jakkāsāni, and its maintenance by his sons.

TEXT

First Face

1. స్వస్తి సక వరుషంబులు ౧౦౫[3]
2. నేంటి సాధా[ర]ణ సంవత్సర ఫా-
3. లుగుణ బహుల ౧ శనివారము
4. నాండు తుమ్మి వె. టి శ్రీ . మం -
5. రటిద సేను . . .
6. ని . .

Second Face

7. తమ్మిరెడ్డి కొడుకు . . .
8. డ్డియు జక్కాసాని కొడుకు కొ-
9. లదీపకుండైన ఆకిరెడ్డి
10. ఎత్తించిన కొ . గుడి ఆకిరె-
11. డ్డి కొడ్కు లక్ష్మిద్వాన అప్పన-
12. కేతన కొమ్మిన ధమ్మవు-
13. నడపువారు

## 197

(A.R. No. B. 162 of 1932)

**Puliguṇḍu (near Pulikallu), Chittoor Taluk, Chittoor District, Andhra Pradesh**

On a hero-stone set up by the side of the Guṇḍīśvara temple

This is dated Sarvadhāri, Māgha śu. 5 . . . . .

Records the death of Ādepa, son of Tupāki Siddhana, probably in a fight, on behalf of Veṅgaḷappa-Nāyuḍu. In characters of the 17th century A.D.

TEXT

1. శ్రీమ-

2. తు స-
3. ర్వధా-
4. రి స-
5. ంవత్సర మాఘ
6. శు ౫ వెంగ్గళప్ప-
7. నాయని అవసరా-
8. న తుపాకి సిద్ధిన-
9. కొమా-
10. రుడు ఆ-
11. దెపమ్మం-
12. తిం బొ-
13. ందెను

## 198

(A.R. No. B. 163 of 1932)

**Nāragallu, Chittoor Taluk, Chittoor District, Andhra Pradesh**

On a slab built into the wall of a shrine in the Rāmasvāmin temple

This is dated Śaka 1764 (expired), Kali 4943, Śubhakṛit, Chitra (Chittirai) month, 26th day.

Refers to the regime of Lakshmīdēvi-Ammāḷ, the daughter of Raṅga-Kṛishṇa Muddu-Vīrappa-Nāyaka of Tanjore, and the wife of Kumāra-Veṅkaṭappa-Nāyaka, who was son of Veṅgama-Nāyaka and the grandson of Anantappa Nāyaka, the chief of Nāragaṇḍapāḷem under her direction, her brother Kannamma Nāyaka who was her agent (*muktyār*) built the temple of Paṭṭābhirāmasvāmi at Nārgallu and made gift of land for providing services.

TEXT

శ్రీరామజయం

1. స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవషం-
2. బ్బులు ౧౭౬౪ కలియుగాబ్దాః ౪౯౪౩ ప్రభవాది గతాబ్దాః
3. ౭౫ అగునేటి శూభకృతు నామ సంవత్సరమంద్దు నారగంట్టపా-
4. ళెం ప్రభువులయిన మహారాజరాజశ్రీ అనంతప్పనా-
5. యనివారి కుమారులయిన వెంగ్గమనాయని పుత్రులయి-
6. న కుమార వెంక్కటప్పనాయనివారి భార్యగారైనా మహారా-
7. జ శ్రీ తంజావూరు అట్టారు వెంక్కటసామి నాయని వా-
8. రి సప్తకుమారులలో పెద్దకుమారులయిన రంగకృష్ణ ముద్దు-
9. వీరప్పనాయని వారి కుమాతెౕ॥ అయిన లక్ష్మీదేవమ్మగారి దొర-

10. తనములోని దరిపాళెం మొక్త్యారుదారులయిన మానహు-
11. దరులయిన తంజావూరు అల్లూరు కన్నమనాయనివారికి వు-
12. త్తరవు యిచ్చినారగంట్చి శ్రీ పట్టాభిరామస్వామివారికి దేవ-
13. ళంను తనముగా గర్భగృహం రాతిమంటపం మద్దె సత్రం వగైరా
14. కట్టించ్చి ధర్మం నడిపించ్చమని ప్లవ సంవత్సర చిత్రనెల ౨౬ తేది శే-
15. లవు అయినారు[॥*]

## 199

(A.R. No. B. 186 of 1932)

**Aravapalle (hamlet of Melandoḍḍi), Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a slab set up near the Āñjanēya temple

This is dated Sādhāraṇa, Chaitra śu. 5.

Records a *perumbaḷi-sarvamānya* grant of the village Attikuṇṭa made to a certain Gollanāgu Vōbulēśa by *Mahānāyaṅkāchārya* Timmappa Nāyaka, son of Tippi-Nāyaka.

TEXT

First Face

1. శ్రీమతు సాధారణ సంవత్సర
2. చైత్ర శు ౫ లు శ్రీమర్నమహానాయం-
3. కచార్యులైన తిప్పినాయని కొ-
4. మార తింమప్పనాయనింగారు గొ-
5. ల్లనాగు వొబుళేశునికి యిచిన పెరుంబ-
6. ళి సిలాశాసనక్రమమెట్లనను యీదినం
7. ఆరభ్యగాను అత్తికుంట స్తళం నీకు యి-
8. స్తిమి గనక యిందుకు యెల్ల పొలిమేరల
9. వివరం తూర్పుకు క్రిష్ణాపురం యెల్ల శాసనా-
10. లు ముచ్చమామిడికుంటకు పడమటి పొద-
11. లకుంట దక్షణానకు మాదనిపల్లెకు పోయి-
12. న అడదండ దొకతాలర్పల్లి పొలం అంచు-
13. నల గట్టు పడమటికి మీల బండశాసనా-
14. లు గొపిసెట్టిపల్లె పొలం మెర శాసనాలు వు-
15. త్తరానకు చిన అత్తికుంట కొనమడ్లదగరిపుట-
16. దిన్నలు యీ కుంట తూర్పుమరవనల గుండ్లు

Second face

17. ౧౦౨ ఆ తూర్పుతోళ్లబండ్ల అత్తికుం-

18. టస్తళం కంన్యపొలం యిందు్క చల్లె తల్లి గలసిన కుంట-
19. లు ౭ న్ను నీవు విరివిగా సాగించుకొనియి గ్రామాన పుట్టిన రొఖ -
20. దాన్యాలు కాణికె వల్లనం నల్లెద్దు సుంకం మహిరాచగుత్తచాకి-
21. మంగ్గలిపంన్ను మగ్గం పన్ను సహా నీకు సర్వమాన్యంగా యిస్తి-
22. మి నీవు మా తాత వొబిళినాయిని పేరున కొ-
23. మారునిమపేరు బేడితివి గనక మాపుత్ర -
24. పౌవ్త్రా పారంపరియంతంమున్ను న-
25. డపగలవారం యిందుకు యవ్వరు కీడు -
26. దలచి ఆసించినానూ వారణాసి
27. లొను బాపని గోవును తమసుగు-
28. రువుల చంపిన పాపానబోదురు

## 200

(A.R. No. B. 207 of 1932)

**Siddareḍḍipalle (near Vanamaladinne), Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a slab lying in a field to the west of the public well

This is dated Tāraṇa, Māgha ba. 14, Tuesday.

Damaged. Seems to record the some grant to Kuṁṭhavaram Nārasiṁhaya by Immaḍi-Chikkarāya of Suguṭūru. In late characters.

TEXT

శుభ

శాసనం

1. శ్రీతారణ సంవచర మా-
2. ఘ బహుళ చతుదశి మ-
3. లు సుగుటూరి యింమ-
4. డి చిక్కరాయలయగారు
5. కుంభవరం నారసింహయకు ఇ-
6. చ్చిన . శింనమారం గృహం[॥*]

## 201

(A.R. No. B. 213 of 1932)

**Punganūr, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a stone in the sluice of the tank at the west end of the Venkaṭaramaṇasvāmi street

This is dated Śaka 1644, Śubhakṛit, Vaiśākha, śu. 12.

Records the construction of a tank and gift of a flower garden to the temple of Jagadīśvara by Muddamma, the daughter of Guṇḍapalle Veṅkaṭapati-Nāyaka and the wife of Immaḍi-Chikkarāya Tammaya Gauṇivāru, son of Vīra-Chikkarāya.

TEXT

1. స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శా-
2. లివాహనశకవర్షంబ్బులు
3. ౧౬౪౪ అగుననియడి శుభ-
4. కృన్నామ సంవత్సర వైశాఖ శు ౧౨-
5. లు రాజశ్రీ వీర చిక్కరాయలవారి
6. కుమారులయిన యిమ్మడి
7. చిక్కరాయ తమ్మయ గౌని వా-
8. రి పత్ని అయిన గుండపల్లె వెం-
9. క్కటపతినాయని కుమార్తె ము-
10. ద్దమ్మ అమ్మగారు జగదీశ్వర
11. ప్రితిగాను కట్టించ్చిన సరుస్సు
12. యీ సమీపమంద్దువుండ్డెటి
13. పూలతోట యీ ధర్మం వృద్ధిపై-
14. ందించ్చేది యీ ధర్మానకు య-
15. వరు అవరోధన చెశి నా కా-
16. శిలో గొవధ చెశిన పాపాన
17. బోదురు

## 202

(A.R. No. B. 214 of 1932)

**Punganūr, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On the west and south walls of the Śiva temple near the tank

This is dated Śaka 1738, Dhātu, Māgha śu. 15.

Records the renovations made to the shrine of the goddess in the temple of Jagadīśvara and construction of the *Śikharam* in the shrine of Hanumān by Mummaḍi-Chikkarāya, son of Dēvīrammaṇi.

TEXT

1. శ్రీ శాలివాహన శకవర్షంబులు ౧౭౩౮ అగునని-

2. యడి ధాతు సం౹ మాఘ శు ౧౫ లు యీ అంమ్మవారి శిఖర-
3. ము ముఖమంట్టపము మహద్వారము జగదీశ్వర ప్రితిగా౹
4. మరా౹ సుగుటూరు యింమ్మడి చిక్కరాయలవారి పుంణ్యస్త్రీ
5. వూలపాటి రంగ్గగవుణి వారి కుమార్తెలగు దేవీరంమ్మ-
6. ణ్ణిగారి పుత్రులైన ముంమ్మడి చిక్కరాయలవారు
7. హనుమంత్తరాయస్వామివారి శిఖరం కోనేటికి పశ్చిమం
8. కల్యాణమంట్టపం మీద శిఖరం కట్టించ్చినది
9. మ౹ రా౹ ముంమ్మడి చిక్కరాయలవారు సత్రం పని యోగూ-
10. దా యీ దేవస్థానానకు వజ్రగార చెయించ్చి విమానం
11. కట్టించ్చినారు

## 203

(A.R. No. B. 215 of 1932)

**Punganūr, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a slab set up in the courtyard of the Veṅkaṭaramaṇasvāmi temple

This is dated Śaka 1739, Īśvara, Vaiśākha, ba. 30, Solar eclipse.

Records the construction of a temple and installation of the god Kalyāṇa-Veṅkātēśvara at Punganūru and also made gift of lands in the village for providing various services by Immaḍi Śaṅkararāya of the Sadāśiva-gōtra and the Suguṭūru family.

### TEXT

కల్యాణ వేంకటేశ్వరస్వామి

1. స్వస్తి శ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబ్బులు
2. ౧౭౩౯ అగుననియెడి యీశ్వరనామ సంవ్వత్సర వైశాఖ బ ౩౦ యీ-
3. శుభదినమంద్దు ॥ శ్రీ॥ కల్యాణ౹ వారికి సదాశివ గోత్రోద్భవులయ్ని సు-
4. గుటూరు ముంమ్మిడి చిక్కరాయలవారి పౌతృలయ్ని యింమ్మడి చిక్కరాయ-
5. లవారి పుంణ్య స్త్రీ వూలపాటి రంగ్గెగౌనివారి కుమార్తెలగు దేవీరంమ్మంణి
6. గారి పుతృలైన ముంమ్మడి చిక్కరాయలవారుంన్ను యింమ్మడి చిక్కరాయ-
7. లవారి పౌతృలైన పెద్దచిక్కరాయలవారి పుంణ్యస్త్రీ అక్కాజంమ్మణ్ణి గారి
8. పుతృలైన యింమ్మడి శంక్కరరాయలవారుంన్ను సూర్యోపరాగ పుంణ్యకా-
9. లమంద్దు సమర్ప్పించ్చిన భూదాన శిలా శాసనక్రమమెట్లంన్నను పుంగ్గనూ-
10. రు కోనేరు దగ్గర దేవస్తానము సత్రము కట్టించ్చి॥ శ్రీ॥ వారిని ప్రతిష్ఠచె-
11. యించ్చి నిత్యపడితరదీపారాధన అఖంఢ్డ అలంక్కారవస్త్రాలు పండ్డుగ
12. పర్వ్యములకు అర్చనా వృత్తికి సహాగాను ఆచార్యపురుషులకు మంత్ర-

13. పుష్పం బ్రాంహ్మణులకు నట్టువ మంగ్గళహారతికి మేళగాళ్లకు పూలు
14. తెచ్చె సాతానికి దేవస్థానం కావిలి బంట్రోతుకు సంన్మార్జనంచేశె ఆడు-
15. జనానికి యీ శివాజనాలకు సహాగా నడవవలశినంద్దులకు మాయె-
16. లు బడికి చెల్లె కోత కోట స్థళానకు వుళవైన శెట్టిపెట చెరువు కింద్దమా-
17. ద సమంద్దం మడి ఖ ౧౨॥౧ పద్మోధుబుట్లూ పద్దకొండ్డు తూము -
18. లుంన్ను మోదుగలపల్లె స్థళానకు నెళవైన కంభం బండ్డపల్లెనుంన్ను
19. నిర్ణయం చెశి యిచ్చినాము గన్కు యింద్దులకు స్వామివారికి నిత్యపడి-
20. తర దీపారాధన అఖండ్డ అలంక్కార వస్త్రాలు పండ్డుగ పర్వాలకు
21. సహాగాను కంభంబడ్డపల్లె ౧ శెట్టి పెట చెరువుకింద్ద దసమందం మడి
22. ఖ ౧౭॥౧ పధ్మోడుబుట్లూ పద్దకుండ్డు తూముల యింట్టకి స్వామివా-
23. రికి ఖ ౪॥౧ నాల్గు బుట్లూ పదకొండ్డు తూముల అర్చనావృత్తికి
24. ఖ ౨ రొండ్డు బుటు క్రిష్ణమాచార్యులవారికి ఖ ॥౦ పంద్దుం మంత్రపుష్ప-
25. ంబ్రాంహ్మణుల జ ౨ కి ఖ ౨ రెండ్డు పుట్లు పూలు తెచ్చె సాతానికి ఖ ॥౦
26. పద్దుం మంగ్గళహారతి నట్టువవాండ్లకు ఖ ౧॥౦ పుట్ట పంద్దుం మెళగా-
27. ళకు ఖ ౧॥౦ పుట్టపంద్దుం బంట్రోతుకు ఖ ॥౦ పంద్దుం సంన్మార్జనిజ ౧
28. కి ఖ ॥ పంద్దుం యిదిగాక రదూత్సవానకు పండ్డుగ పర్వాదులలో అభి
29. షేకాదులుకుంన్ను వెంచ్చెపు అయ్యెటప్పుడు దివిటల నూనెకుంన్న న -
30. గరినుంచ్చి కోటలో దేవస్థానాలకు యిచ్చిన ప్రకారం యిచ్చెటట్టు యీ ప్ర-
31. కారం నిర్ణయపరచి సమర్పించ్చినారము॥శ్లో॥ స్వదత్తాద్విగుణం పుం-
32. ణ్యం పరదత్తానుపాలనం పరదత్తాపహారేణ స్వదత్తం నిష్ఫలం భవేత్॥
33. దానపాలనయోర్మ్మధ్యే దానాఛ్రేయోనుపాలనం దానాత్స్వర్గమవాప్నోతి
34. పాలనాదచ్యుతం పదం॥ మద్వంశ్శజాః పరమహీపతి వంశ్శజావా। యె-
35. భూమిపాః సతతముజ్వల ధర్మచిత్తాః మద్ధర్మమెవ మనిశం పరిపాలయ-
36. ంత్తి। తత్పాదుకాద్వయమహం శిరసా నమామి

**204**

(A.R. No. B. 216 of 1932)

**Punganūr, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a slab set up near the entrance of the Rāmasvāmi temple in the Bazaar street

This is dated Śubhakṛit, Chaitra, ba. 30.

Settles the rates of contributions payable by the several villages of the Puṅganūru-sīma by *Tammaya-Gauṇayavāru* instead of farming the revenue of the *sīma*. In late characters.

TEXT

First Face

1. శ్రీరామా
2. శుభకృతు సంవత్స-
3. ర చైత్ర బ ౩౦ లు పు-
4. ంగనూరిస్తళమందు ఆ-
5. . . . . . . ను . . . మంద-
6. ంగాను . . . . . . యి తంము-
7. నాగయవారికి దేశం-
8. వారు తెలుపుకోగాను
9. గురవ . నీరుంని ఇచినా-
10. రు గనక యిందులో
11. నింనఞయం పుంగనూ-
12. రి శీమమూలంగానూ
13. ంత్రాలను గ ౧ కిం౹౦
14. లెఖ నుంను నగరం
15. వారికిం నిరాణువవా-
16. రికినివారి౧ ని పద్దెనిమి-
17. ది పణాల . . . రినిం

18-22 lines are damaged.

Second Face

23. యిందుకు
24. యవరాయనే-
25. మి యీా యలె-
26. మంనపట్టికింని-
27. యీామణపూరి
28. యెవద . . . మిస్తిమి
29. నురి . . యింమని -
30. లద మా ఖ న ప-
31. వొంనివారు కు-
32. లంలోకూ . దమి-
33. నవారు . . . రు వా . . .
34. చాలవారు మంద-
35. లవారు

36-37 lines are damaged.

## 205

(A.R. No. B. 222 of 1932)

**Guḍumpalle (near Kummaranāṭṭam), Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a rock by the side of a spring near a deserted shrine

This is dated Śaka 1738, Dhātu, Āśvayuja, śu. 10.

Records the excavation of the pond by Mummuḍi Chikarāya, son of Immaḍi Chikkarāya of Suguṭūru and of Dēvirammaṇi, the daughter of Vūlapāṭi Raṅga.

TEXT

1. శాలివాహన శక వర్షంబులు
2. ౧౭౩౮ అగుననియడి ధాతు సం। అశ్వ్వ-
3. జ శు ౧౦ లు జగదీశ్వర ప్రీతిగా। మ।రా। సు-
4. గుటూరింమ్మడు చిక్కరాయలవారి పుంణ్య-
5. శ్రీ వూలపాట రంగెగాని వారి కుమార్తె అగు-
6. దేవీరంమ్మంణిగారి పుత్రులైన ముంమ్మడి
7. చిక్కరాయలవారు యెతించ్చిన దాన

## 206

(A.R. No. B. 224 of 1932)

**Kāṭipēri, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a stone set up in a field to the east of the village

This is dated Dundubhi, Jyēshṭha śu. 5.

Records the gift of land by Chikkarāya Tamma Gaunivāru of Suguṭūru to his master Bhūpanapuram Jñānamūrti Ayyavāru.

TEXT

1. దుందుభి నామసం-
2. వత్సర జేష్ట శు ౫ లు
3. శ్రీమతు భూపనపురం
4. జ్ఞానమూర్తి అయ్యవారికి
5. సుగుటూరి చిక్కరాయ తమ-
6. గ[వి]నివారు తమగు[స్వా]మి

7. వారికి . . . దకు స్థళం యెల్లలో-
8. గా చెల్లె భూమి యిచినది

207

(A.R. No. B. 225 of 1932)

**Kāṭipēri, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On a rock in a field to the north-west of the villege

This is dated Śaka 1672, Pramōda, Mārgaśira, ba. 10.

Records the gift of land to the temple of Viśvanāthasvāmi of Kāṭupēri.

TEXT

1. శాలివాహన
2. ౧౬౭౨ అగు
3. ప్రమోద సంవ్వ-
4. త్సర మాగ౯శిర బ ౧౦ లు
5. కాటుపేరి విశ్వనాథస్వామికి స-
6. మపి౯ంచ్చిన మడి శాసనం ॥

208

(A.R. No. B. 233 of 1932)

**Gunḍugallu, Punganur Taluk, Chittoor District, Andhra Pradesh**

On the base of a *dhvajastaṁbha* in a betel-garden called 'Kambadagaḍḍa-maḍi'

This is dated Śaka 1527, Pramādicha, Jyēshṭha, ba. 30.

Records the remission of the *bhikshāvṛitti* taxes due by the barbers in the Gunḍugaṇḍi-*sthala* by Nalagonḍamanāyani Bāli-Nāyaka on the representation of the barber Siṅgōju.

TEXT

First Face

1. స్వస్తి శ్రీ జయాభ్యు-
2. దయ శాలివాహన శక
3. వష౯ంబులు ౧౦౦౫
4. ౨౭ అగునేటి ప్రమా-
5. దిచ సంవత్సర జ్యే-
6. ష్ఠ బ 30 లు శ్రీమం-
7. న్మహానాయంకాచా-

8. ర్యులయిన నలగొండమ-
9. నాయని బాలినాయనిగా-
10. రు తమ నాయంకరానికి
11. చెల్లె గుండుగండస్తలమం-
12. దు కలిగిన భిక్షావతి కా-
13. నికె మంగలసింగొజు మా-
14. రు మనివిగా తెలపగాను

Second Face

15. సూర్య చంద్రలు
16. గలంత్తకాలము-
17. న్ను భిక్షావృతి
18. మంగ్గళపంన్ను మ-
19. న్యంగాను మం-
20. న్నిస్తిమి యిందుకు
21. యవరు తప్పినాను కాసి-
22. లో బ్రాహ్మణని చంప్పిన పా-
23. పానబోదురు

## 209

(A.R. No. B. 3 of 1933)

**Chingalput, Chingalput Taluk, Chingalput District, Tamil Nadu**

On one of the steps leading to the moat, near the Āñjanēya temple

**Vijayanagara : Śrīraṅgarāyadēva**

This is dated Śaka 15[0]2, Vikrama, Kārttīka, śu. 12, corresponding to 1580 A.D., October 19, Wednesday.

Registers the gift of the village Meyyūr in Cheṅgalapaṭṭu-sīma situated in the *amaram* of Maṇḍalēśvara Rāmarāja Veṅkaṭapatirājayyadēva Mahārāja as *sarvamānya* for the daily, monthly and car festivals of god Raghunāyaka at Cheṅgalipaṭṭupāḷem, during the administration of the division by Viśvanāthayyavāru under Daḷavāyi Tirumala Nāyanivāru.

TEXT

1. శ్రీమతె రామానుజాయనమః
2. స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలి-
3. వాహన శకవషంబులు ౧౫[౦]౨
4. అగునేటి విక్రమ సంవత్సర కాతిఀక

5. శు ౧౨ లు శ్రీమద్రాజాధిరాజ రా-
6. జపరమేశ్వర శ్రీవీరప్రతా[ప] శ్రీ వీర
7. శ్రీరంగరాయదేవమహారాయ-
8. లుగారు విద్యానగరమందు వజ్ర-
9. సింహాసనారూఢులై పృద్వీసాంబ్రా-
10. జ్యం సేయుచునుండగాను శ్రీమ-
11. ండలేశ్వర రామరాజు వెంకటపతి
12. రాజయ్యదేవమహారాజులుగారి -
13. కి అమరనాయంకరానకు రాయల-
14. వారు పాలించ్చిన సీమలలోను చెంగలి
15. పట్టుకు ప్రతినామమైన వెంకటాపు-
16. రం సిమదళవాయి తిరుమల
17. నాయనివారి వశమైన విశ్వనాథ-
18. య్యవారి పారుపత్యమందు మెయ్యూ-
19. రు చెంగలిపట్టు పాళెం రఘునాయ-
20. కులకు నిత్యోత్సవ మాసోత్సవ రథోత్స-
21. వాలు మోదలైన తిరునాళ్లు నడపవలె-
22. నని మెయ్యూరు గ్రామం ధారాపూ-
23. ర్వకంగాను ధారవోసి యిచిరి గనక
24. రఘునాయకు సర్వమాన్యంగాను
25. .... ద్రాకర్ణముగాను ధారవోసి . .

## 210

(A.R. No. B. 23 of 1933)

**Hanumantapuram, Chingalput Taluk, Chingalput District, Tamil Nadu**

On a stone lying near the Kēśava-Perumāḷ temple

This is dated Śaka 1472, Sādhāraṇa, Jyēshṭha, śu. . ., Thursday.

Records the gift of money (50 *rūkas*) for celebrating the *tōmpu-tirumāḷ* (garden festival) of the god Chennakēśavanātha of Hanumantapuram by a certain Tōṇṭapalli Gaṅga. It states that the interest on the 50 *rūkas* would be 5 *rūkas* which are to be utilied for the celebration.

TEXT

1. స్వస్తి శ్రీ శాలివాహన శకవర్షంబులు
2. ౧౪౭౨ అగునేంటి సాధారణ సంవత్సర జ్యేష్ఠ శు

3. గురువారానను హనుమం[త]పురం చెన్నకేశవనాత-
4. రబండారానకును తోంపు తిరునాళ మహోత్స-
5. వానకును తోంటపల్లి గంగండు ఇచ్చినర్ ౩౦ ఇ-
6. యాంబై రూకలకును వడ్డి ఐదురూకలు యెత్తితి-
7. పు తిరుణోళ మహోత్సవం సాగింపగలవారు
8. గ్రామవారు ఇ తోంపు తిరుణ మహోత్సవం చెన్నాకేశ-
9. వనాతందె సాక్షిగాను ఆచంద్రాకఁగాను నడ-
10. పంగలవారు ఇ తోంపు తిరుణోళకు విఘు-
11. తం ఆడెవారు గంగకంతగోవును జంపిన పాపా-
12. న పోవువారు మాతృ గమనం చెసిన పాపాన బొ-
13. వువారు తోంటపల్లి రెడ్డి కొడ్కు గంగడు శశి-
14. న తొంపు తిరుణోళ మహోత్సవం సాగింప-
15. గలవారు ఇందుకు సాక్షులు హరిహ-
16. రాదులు సూర్యచంద్రులు గంగడు చె-
17. న్నకేశవరాయని సదా సేవ శ్రీ శ్రీ
18. యల్లమ చెన్నకేశవనాతని సదాసేవ
19. . . పల్లి

## 211

(A.R. No. B. 24 of 1933)

**Hanumantapuram, Chingalput Taluk, Chingalput District, Tamil Nadu**

On a slab lying near the Māriyammaṉ shrine

This is dated Viśvāvasu, Śrāvaṇa . . . .

Damaged. Records imprecations against the violation of grants made to Brāhmaṇas and [temples] by Mahāmaṇḍalēśvara Rāmarāja Chinna-Timma Mahārāja.

TEXT

1. విశ్వావసు సంవత్సర శ్రావణ . . .
2. శ్రీమన్మహామండ్డలేశ్వర రామరాచ్నితి . .
3. వ మహారాజులు అగ్రహారాలకు సిలాశా . .
4. వెఇంచిన ప్రకారం॥ విప్రదత్తంబైన వ్రిత్తికాసించు
5. . తి తన చెలియలిం బట్టుకొనుట దేవతాక్షతంబు తం-
6. పోవుట కంన్నతల్లిని కనయందలంచుకోనుట। అగ్రహార
7. శ్రోత్రియములు కొనంజూచుట తన గురుపత్నిందగులు కొ-

8. నుట। విత ..... ము వట్టుట తనభార్యకు నావట్టువట్టు
9. కొనుట। ........ మవార్యము నొడి(వి (వ్రాసి సిలాశాసన
10. ........ దొనెలు భూమిలో రామరాజు తిమ్మ దా
11. ........ తింమ్మ విభుండు

## 212

(A.R. No. B. 90 of 1933)

**Ikal, Chingalput Taluk, Chingalput District, Tamil Nadu**

On a stone set up near the Lakshmīnārāyaṇa-perumāḷ temple

This is dated Īśvara, Phālguṇa śu. 5.

Records the gift of land as *sarvamānya* for conducting worship to the god Lakshmīnārāyaṇasvāmi at Iyaku *alias* Anantāchāryapuram by Rāchamalla Veṅgana and the several *ayyaṅgārs* of the village.

TEXT

1. .... యీశ్వర సంవచ్చర
2. భాల్గుణ శుద్ధ ౫ లు శ్రీమతు ఇ-
3. యకు ప్రతినామమైన అన-
4. ంతాచార్యపురతాయ బ-
5. మాలు ఆదివరాహర్మ .
6. గారు మొదలైన అయ్యంగారుల-
7. న్ను అమరం మెతిన రాచ్చ-
8. మల్లవెంగ్గనాను
9. లక్ష్మీనారాయణస్వామి
10. కైంకర్యానకు కోయిలకు
11. పడమర పల్లం అరకో-
12. ణి సవఁమాన్యం శేయ్తుంమి ధ-
13. మాఁక్తి(న్కి) యెవరు విఘాతం శె-
14. శినవారు గంగ్గాతీరందు తల్లి త-
15. (డిని గురుల చంపిన పాపాన
16. పోంగలవారు

## 213

(A.R. No. B. 258 of 1933)

**Abbūru, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a Nāga-stone set up in a street

**Velanāḍu Choḍas : Kulōttuṅga Rājēndrachōḍa**

Damaged. Records the gift of lands to the temple of Sōmēśvaradēva at Abū[ru] in Koṇḍapaḍumaṟa by certain Reḍḍis for the merit of Kulōttuṅga Rājendra-Chōḍarāja, on the occasion of Uttarāyaṇa Saṅkrānti.

TEXT

1. స్వస్తి శ్రీ ..... మసి సంక్రాత్తి
2. నిమిత్తము ...... శ్వర కులోత్తుంగ్గ రాజేంద్ర
3. చోడ రాజులకుం బుణ్యముగాం గొండపడు-
4. మటిలోని ............ సోదిరడ్డియు
5. ప్రోలెయ ..............
6. యకుండు ..... అబూరి శ్రీ
7. సోమేశ్వరదే[వరకు] పెట్టిన నేల .... ఖ ॥ యి గుడి
8. కిత్తాన బా ..... డ్లు దిత్తులు ॥ కాస్యప్రో-
9. లాచారికి . ౧౨ .... యినియపరడియు కీతా
10. మరడ్డియు అ ..... యు
11. లావెలిరడ్డి ...... మోదలయి సేయిచ్చ్రితే
12. ఢ్డి పొత్తపికి ఖ ౧ . ౨ [చో] . భట్లు ఖ ౧ నేల
13. భట్లు ఖ ౧ మాల్య ఖ ..... దెవతకున ౧
14. స్వదత్తం పరదత్తం వా యో హరేత వసుం-
15. ధర షష్టివర్ష . సహస్రాణి విష్ఠాయాం జా-
16. యతే క్రిమి .... ధమ్మవునకెవ్వరేని విఘ్న-
17. ము సేసి ...... దుక్క కపాలమునం గుడిచిన
18. వారు ....... ప్రచ్చినవారు గంగ్గకఋ-
19. తవేయి ..... వధించ్చ్చిన పాపము
20. యూరి .... భాగమున ప్రిత్తులు

**214**

(A.R. No. B. 259 of 1933)

**Aminbāda, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a rock on the Ammavārikoṇḍa

**Reḍḍi : Peda Kōmaṭi Anna-Vēma**

This is dated Śaka 1298, Nala, Māgha, Pūrṇima.

Records the construction of the temple, *Prākāra* and *gōpura* of the temple Mūlaṅgūramma (a family deity of the king) and also gifted three villages *viz.*, Veḍidaramu,

Mūlaṅgūru and China-Palakalūru in Kōṭabhūmi for providing services in the temple by the king.

TEXT

1. శకాబ్దములు సహస్రమును నిన్నూంట తొంబది యెనిమిదియగు భవ్య సంఖ్యాం గలిగి యొప్పారద . -
2. నలవత్సరంబున మాఘమాసము పూర్ణిమా దినమున విశ్వోత్తరుండ్డన్న వేమభూపాలుండ్డు దమకులస్వామినికమృ త-
3. కిరణరేఖావతంసకు శ్రీమూలం గూరమ్మకఖిల జగన్మాతకంగరంగభోగంసిద్ధికై ధార్వోసి యిచ్చు గ్రామము-
4. లు మూండు శ్రీ కోట భూమియందు వెడిదరము మూలం గూరంచ్చిన పలకలూరు। దానఖచరేంద్రుండా-
5. చంద్రతారకముగా॥ క్రమపరిప్రాప్త సామ్రాజ్యసింహాసనాధ్యాసియై యఖిలరాజాధిరాజ పరమేశ్వ-
6. రుండా జిపాధుఁండ్డు పెదకోమటన్న వేమాధీశుండతిఁ . . . పినతంణ్డి యనవేమభూపతి సేసిన ధమఁ-
7. ముజీఁతముగాంగ। నీ గ్రామములు మూంటినెల్ల కాలంబు భోగై[శ్వర్య] సవఁమాన్యతం నొసగె। నంబికకు మూల-
8. ంగూర మకఖిల జననికదింగట్టించె భువనమోహనముగాంగ। సవఁలోకోన్నతినభ్రంకషంబులైన గుడి[యు]-
9. ంబ్రాకారవలయంబు గోపురములు।

10 -14 Lines are damaged

15. మూలంగూరమ్న మూలంగూరు సీమాచిహ్నాలు తూర్పునకు చెల్లఁతెరువు దక్షిణానకు గువ్వ-
16. గుంట్టిబాశినవాంగు। పడుమటికి చెల్లోఁనిగుండు ఉత్తరానకు అణ్ణసంమూడి . . . ఉత్తరపు
17. కొమ్ము। పినపల్కలూరికిన్దూర్పునకు బాల్లిణాయిన్ని ఆఙాతిచాయములకు డెకొండసగం। దక్షిణానకు
18. నల్లపాటికింబోయిన దెరువున్ను బొగ్గులగడ్డున్ను। పడుమటికి యెల్లపవాంగును। మేటిదాపలుగో .

## 215

(A.R. No. B. 260 of 1933)

**Bhṛigubaṇḍa, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a Nandi-pillar standing opposite to the temple of Sōmēśvarasvāmin

This is dated Śaka 1439, Īśvara, Kārttīka, ba. 30, Friday, corresponding to 1517 A.D., November 13.

Registers the grant of a Nandi-pillar by a certain Vīrisețți.

TEXT

1. స్వస్తి శ్రీ శకవష౯ంబులు
2. ౧౪౩౯ అగునేంటి యీశ్వర స-
3. ంవత్సర కార్తి౯క బ ౩౦ శు[క్ర]వా-
4. రం వీరిసెట్టి సమప్పి౯ంచ్చిన
5. నంద్దికంబము॥

## 216

(A.R. No. B. 261 of 1933)

**Bhrigubanda, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone set up to the south of the Chennakēśavasvāmi temple

This is dated Śaka 1184, Dumdubhi, Uttarāyaņa Sankrānti, Tuesday.

Records the gift of lands for burning perpetual lamps in the temple of Kēśavadēva by a certain . . . . Rāju. Further it records the gift of land at Rāvipādu by Angareka Nāgi-Nāyaka.

TEXT

1. స్వస్తి శ్రీ సక[వరుషంబులు ౧౧౮౪]
2. డంగు దుందుభి [సంవత్సరమున] యుత్తరా-
3. యన సంక్రాంతి పుణ్య మంగల -
4. వారమున పండము రాజు శ్రీ
5. కేశవదేవరకు తామరచె[ఱువువె]నక అముదు-
6. పడికి ౨ రెండు మత్తు౯లు . . . . . గారుంచెల్లని-
7. చితిమి దీపమునకుగాను . . . వీని ఆచ-
8. ంద్రాక్కముగానిచ్చితిమి . . . . . డు అనుమదాసి
9. దీపమునకు యెంటమ[పుటిగ] లు [త్రుఱు]మవాండు అరదీపము
10. కెసవదాసి అరదీపము అను[ప్పి]బోయుండు అరదీపము
11. నరబెంగరదీప పణిసేసి పెట్టిన దీపాలు ౨ రెండు వీని న -
12. డపినవారికి అస్వమేధ యాగఫలము వీని నడపనివరికి
13. గంగకఱుత కవిలంబొడిచినవారు
14. అంగరెకనాగినాయడు [రా]విపాడి చెఱువ [వెనక] అర్ద్ధ౯
15. స్వదతాం ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనం పరదత్తా-

16. పహారేణ స్వదత్తం నిష్ఫలం భవేతు। స్వదత్తం పరదత్త-
17. ంవాయో హరేతి వసుంధరా శ్షష్టివ్వరుష స-
18. హస్రాణి విష్ఠాయాం జాయతే క్రిమిః

## 217

A.R. No. B. 262 of 1933)

**Bhṛigubaṇḍa, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone set up to the south of the Chennakēśavasvāmi temple

This is dated Śaka 1429, Prabhava, Chaitra, śu. 5, Thursday, corresponding to 1508 A.D., March 7. However the week day was Tuesday.

Records the consecration of the image of Hanumān in the village Bhṛigumaṇḍa by the minister Makkapāṭi Siṅgana, son of Pinna-Gōpaya and Bāvanāṁbikā (of Āpastaṁba-sūtra and Kāsyapa-gōtra).

TEXT

1. శ్రీ లక్ష్మి నరసింహ్వాకృపా లీలావర్ధ-
2. మాన భోగ్యోన్నతుండై[వా]లనేకాదసిప్ర-
3. తసీలుండు భృగుమండ్డమంత్రి సింగ్గన
4. వెలసెను॥ తనయుండ్డు బావమాంబిక-
5. కు అనఘుండు శ్రీభట్టరళఘురయ్యకు ప్రి-
6. యుడైనటి పిన్నగోపయ సింగన ఘనుండా
7. ఆపస్తంబసూత్ర కాశ్యపగోత్రుండు॥ వరవి-
8. భవంబుతోడ శకవర్షములబ్జనేత్రవార్ధి
9. [సా]గరసుతు సంఖ్యనెంన్నికకుం గల్గిన యాప్ర-
10. భవాబ్ద చైత్ర మందరుడగు శుద్ధ పంచమి
11. బృహస్పతివాసరమంద్దు లగ్నసుస్థిరమున
12. మక్కపాటిపుర శింగ్గన చేసెంబ్రతిష్ఠ వాయు-
13. జుర్ను॥ శ్రీమతే రామానుజాయనమః॥

## 218

(A.R. No. B. 263 of 1933)

**Bhṛigubaṇḍa, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone set up in a field to the east of the village

**Haihaya : Rājarājadēva and Bētarāja**

This is dated Śaka 1040, Uttarāyaṇa.

Records the gift of land for providing offerings to the god Nārāyaṇadēva at Bikkibaṇḍa in Pallinādu by Pennama Nāyaka and Kāma-Nāyaka of Taṅgaḍumpūṇḍi. Refers to the Teliki-1000 of Bejavāḍa, who built the Bikkibaṇḍa Nārāyaṇadēva temple.

TEXT

First Face

1. స్వస్తి సమధిగత పఞ్చ-
2. మహాసబ్ద మహా-
3. మణ్డలేశ్వరయనేకొ-
4. త్తుంగ్గతరంగ్గసంగ్గా-
5. తలవణోదధివేలావ-
6. లయనలయితగంగ్గా-
7. పాయ్యార్ంత మధ్యదేసా-
8. ధీస్వరమవాస్వతీ పుర-
9. వరేశ్వర నైహయవంసో(శో)-
10. ద్భవనాత్రేయగోత్రప-
11. విత్రనత్యుగ్రనరశిర-
12. దప్పర్న ధ్వజమహాప-
13. అఘూషర్సశ్రబాహు-
14. ప్రతాపవీయ్యర్గుణ
15. సంపన్నులైన శ్రీమన్మహా-
16. మణ్డలేశ్వర రాజరాజ-
17. దేవణ్డను బేతరాజును
18. నుత్తరాయన నిమిత్యమున
19. సఖవరుషములు ౧౦౪౦

Second Face

20. శ్రీహిత-
21. ంగ్గడుంబూ-
22. ణ్డు పెన్న-
23. మనాయ-
24. కుణ్డును
25. కామనాయ-
26. కుణ్డును-
27. బిక్కిబ-
28. ణ్డనుణ్డు-

29. గాంబల్లి-
30. నాంటిలోన-
31. బిక్కిబ-
32. ణ్డినారాయ-
33. నదేవరకు
34. నివేద్యము-
35. నకు నేటి
36. తూప్పూణన

Third Face

37. యేనువుట్ల యాడ్ల-
38. పట్టు యాచంద్రతా-
39. రకముగా నిచ్చితి-
40. మి యి భూమిన-
41. డపనివారు గంగ్గ-
42. కఋతవేయిగవి-
43. లలవధించ్చినవారు
44. శ్రీమద్వాళుక్యరాజ్యమూ-
45. లస్తంబాయమానులు స-
46. త్యసన్థానులు గురుదేవపా-
47. దారాధకులు పరహిత
48. సాధకులు కపిలమ-
49. తస్తానప్రద్ధితులు
50. చగమతిలబ్దవరప్రసా-
51. దకులు కవిగమకపా-
52. టి వాడినటనగ్నదీనా-
53. నాథపణ్డితజనసము-
54. ద్ధరులు నయోద్యాపుర-
55. విప్రాన్వయభ్రిత్యులు

Fourth Face

56. సవ్వాణలో-
57. కాశ్రయ
58. జనస్తుత్యు-
59. లైన శ్రీమ-
60. తు బెజ-

61. వాడ తెల్కి-
62. దేవురకు
63. సతోష .
64. ముగా జ-
65. క్కి సెట్టి వెట్టి
66. న్కి బిక్కిబ-
67. ణ్డనారాయ-
68. నదేవరకు
69. గుడి ఎత్తి-
70. చెకులప్ర-
71. విత్రుణ్ణె
72. స్వస్తివన్నా-
73. కుడివేమ-
74. నవల్లి వి-
75. ష్ణునకు ద-
76. సావతారం

## 219

(A.R. No. B. 264 of 1933)

**Bhṛigubaṇḍa, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone built into the temple of Chennakēśava

This is dated Śaka 1319, Īśvara, Pushya, śu. 7, Thursday, Uttarāyaṇa Saṅkrānti, corresponding to 1398 A.D., January 25.

Damaged. Records the gift of land in the village of Toṇḍapi to the god Kēśavadēva of Bikkibaṇḍa by Daṇḍi Peddi of Śrīvatsa-gōtra.

TEXT

1. స్వస్తి శ్రీ శకవర్షంబులు
2. ౧[౩౧౯] అగునేంటి ఈశ్వర స-
3. ంవ్వత్సర పుష్య శు ౭ గు-
4. ఉత్తరాయణ సంక్రాం-
5. త్తి పుణ్యకాలమున బిక్కి-
6. బండ్డ శ్రీ కేశవదేవరకు
7. హవిర్బల్యర్చ్చనాదులకు

8. శ్రీవత్సగోత్రము దం-
9. డిపెద్ది . . . తమతల్లిద-
10. ండ్రులకు ధమ్మాఁమ్ముగాను
11. తొండ్డపిలోన భూమి
12 - 14 Lines are damaged

## 220

(A.R. No. B. 265 of 1933)

**Makkapāḍu (hamlet of Bhṛigubaṇḍa), Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted near a pickly-pear bush

This is dated Śaka 1088, Uttarāyaṇa Saṅkrānti.

Damaged. Seems to register a gift (some land) to the god Sōmanāthadēva by Nūki-śeṭṭi, for the merit of his parents.

TEXT

1. స్వస్తి శ్రీ శకవషఁంబులు
2. ౧౦౮౮ అగునేంటి
3. [ఉత్తరాయ]ణ సంక్రాంత్తి నిమిత్తమున[స్వస్తి]
4. . . బం . . . . . . . . ండు . . . . . .
5. . . . . . . . . . . శ్రీ సోమనాథదే-
6. వరకు . . . . . . . . . . . . . . . .
7. . . . . . మున . . . . . . . . . .
8. . . . . . . . . . .ంచిన నూకిశెట్టి దమతల్లి[దండ్రు]-
9. లకు ధమ్మాఁవుగా . . . . . .
10. . . . . . డుమటి చా
11.
12. . . . . చి ఇచ్చి యీ ధమ్మ . . . .
13. . . . . . . . . పెట్టి . . . . . . .
14. వర . . . . . . . . . . . . .
15. . . . . . . . . .వాండు నడప . . . . .
16.
17. . . . ందర . . . . ము . . . . . . . . . . . .
18. జాయతే క్రిమి . . . . . . . . . . . .
19.

## 221

(A.R. No. B. 266 of 1933)

**Dammālapāḍu, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone set up near the ruined temple of Subrahmaṇya

This is dated Śaka 1725, Duṁdubhi, Māgha, śu. 2, Monday.

Records the erection of Swinging-pillars in the temple of Kōmavalli by Kōṭa-Sachiva of Prattipāḍu.

TEXT

1. శ్రీరాజ్యలక్ష్మి కామేశ్వరీ శాసనం
2. శరనయనాద్రి శతకర సంఖ్య శ-
3. కంబ్బున నొప్పు దుందుభిఁ నరమ-
4. గ మాఘ శుద్ధ దిదియా సోమవా-
5. రమున్నం మహాయశః పరడగు-
6. ప్రత్తిపాటికుల పావనుడచ్చన సుం-
7. ద్దరమ్ముకుఁవర సుతుడైయిన కోట
8. సచివ ప్రభుదుయ్యేలకంభ-
9. ములు ధరంతిరముగ కొమవల్లికి
10. ప్రతిష్టగ నిలొపెను తాధికంబ్బుగ-
11. ను॥ శ్రీమదనగోపాల॥

## 222

(A.R. No. B. 267 of 1933)

**Dammālapāḍu, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone in the temple of Akkakannikas

Refers to a pond of the goddess Rājyalakshmī-Kāmēśvari at Palakalūru. In characters of the 16th century A.D.

TEXT

1. శ్రీరామదే-
2. పలకలూరి మహా
3. స్థానకమగు శ్రీరాజ్య
4. లక్ష్మి కామేశ్వరి పే-
5. తం కొలనూ

## 223

(A.R. No. B. 268 of 1933)

**Dammālapāḍu, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone built into the bund of the tank

**Kākatīya : Rudradēva**

This is dated Śaka 1191, Śukla, Chaitra, śu. 10, Thursday, corresponding to 1269 A.D., March 14.

Damaged. Records the gift of land by a certain Aṁnaya to the god Ananta-Gōpīnātha of Dammulapāḍu for the merit of the king.

TEXT

1. స్వస్తి శ్రీ శకవర్షంబులు
2. ౧౯౧ అగునేంటి శుక్ల-
3. సంవత్సర చైత్ర శుద్ధ
4. ౧౦ గు। నాండు శ్రీ మ-
5. న్మహామండలేశ్వర కాకతి-
6. య్య రుద్రదేవమహారాజు-
7. లకు ధర్మ్మార్త్థసిద్ధిగాను అ-
8. . . ంతరం అంనయ
9.         దమ్ములపాడు శ్రీ అ-
10. నంతగోపినాథ

11-21 lines are damaged.

## 224

(A.R. No. B. 269 of 1933)

**Dhūlipāḷḷa, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted before the temple of Gōpālasvāmi

This is dated Śaka 1679, Dhātu, Chaitra, śu. 5.

Records the construction of a temple along with tower and consecration of the god Vēṇugōpālasvāmi at Dhūlipāḷḷa in Bellaṁkoṇḍa-sīma by a certain Bāli-Śeṭṭi of Tāḷḷūru, who belonged to the Manukula-gōtra, with the premission of Rājaśri Malrāju Veṅkaṭanarasiṁha-Rāyaniṅgāru. Reference is also made to a gift of land to Guṇḍōju and Kāśe Gōpāḷa, who constructed the temple, and also shares in lands to temple-servants.

TEXT

First face

1. శ్రీ స్వస్తి శ్రీ జయాభ్యు-

2. దయ శాలివాహన శకవషకం
3. బ్బులు ౧౬౭౯ అగునేటి ధాత నా-
4. మ సంవ్వత్సర చైత్ర శు ౫ లు బెల్లంకొండ
5. శీమలోను ధూళిపాళ్లలోను శ్రీ వేణుగో-
6. పాలస్వామికి రాజశ్రీమల్రాజు వెంక్కట
7. నరశింహ్వారాయనింగ్గారి శల్వునను మా-
8. నుకుల గోత్రులైన తాళ్లూరి మూతికశెట్టి పౌ-
9. త్రులైన గుర్విశెట్టి పుత్రులైన బాలిశెట్టి దేవా-
10. లయం కట్టించ్చి గోపురం కట్టించ్చి ప్రతి-
11. ష్ఠ చెయించ్చి వుచ్ఛవం చెయించ్చినాడు
12. యీ దెవళం కట్టిన గుండ్డోజు కాశగోపా-
13. ళుకు యీగ్రామాన తూపుక పొలానను
14. గొతెకడుచేను మాన్యం యిప్పించ్చినాడు

Second face

Damaged and Wornout

Third Face

1. ఆచా
2. లమ-
3. ప్రిత్తి ఖ ౧
4. మద్దలిం-
5. మల్లేఖ-
6. మదలియ
7. ప ఇకి ఖ-
8. మోకరి-
9. ఖ 3 ము-
10. రిజలక ఖ-
11. కామక ఖ -
12. బయక ఖ-
13. ఇరుగా ఖ-
14. గోధశఖ ౨
15. ఎఙ్జక-
16. ంఖుమెల-
17. మనికి ఖ ౧
18. గోడమము-

19. నికి ఖ ౧
20. శమని

## 225

A.R. No. B. 270 of 1933)

**Dhūḷipāḷḷa, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted by the side of the Uttarēśvarasvāmi temple

Damaged. Records the praise of a certain Guṇḍa, the grandson of . . . Pallava, his wife Jayāṁbikā and their son Sōma, who is described as Pallavānvayāditya. Further it mentions construction of a temple at Dhūlipāla by Āditya and made several gifts of land for providing services. Mentions Aniyaṅka-Bhīma and Vēṅgi.

TEXT

First face

1.
2.
3. శ్రీమతే . . . . . . . . . .
4. . . . . విదొ . . . . . . . .
5. దెయతిస . . . . . . . . .
6. జ్వలా . . . . నున
7. దీపము ఎత్తి . . . . బో-
8. దియద్వితానుంను
9. రోహకుబోయరు చోడ . .
10. వోములు వల్లవదేవ . .
11. పల్లవుమన్మణ్డుదులదీపకు-
12. తేజోనిధాదారాపురిగణ్డణ్డు
13. ధారావినోదయవంగవసుధ-
14. త్యుపమాన దానవిభతాభిరతుడిగు .
15. పారికిని మత్యవతినుయం . గుజయ .
16. జవీయంబే చా[ళ్యు]కా[హో]త్య గుణమండ-
17. యపారు . [గా]రుండు పల్లవాన్వయాదిత్య-
18. దుద్ధతా . మ . . డు వాయునిజోద్ధయుం-
19. య సామత్యమునంద్దు విజం
20. మసదయలుండాదిత్యుండఖిలజనము
21. ంగ శ్రీమదణీయధిభీమకొ . .

22. . . రాజ్యమ . . మార్కండు సాద-
23. . . శ్రీభీముండ[పు]త్ర్యుండు . జన
24. తన సామర్ధ్యము దస-
25. తి . . . జదునియనురావను తమ
26. తల్లిదండ్రు పున్యమున . . . . .
27. హు . . . నేంటి
28. . . . . . . . సుధాదలయ . . . .
29. . . . . . . త్రాడుబ్రేలదమున . . .
30. విత్తినచేను॥ కొటభపండు
31. వెలకుంగాటయెకండవంగబలదిస-
32. గమునా . . ధూళిపాళకొట్ట . .
33. . . . . దియం సుణది చేను ॥
34. పాబ్దచయ . . . .
35. నుడిన . . . . . . . . . . . . . . .
36.
37. . . . . . . . . . . . . యెమకు . . . .
38. చేను . . . యస . . .
39. . . . . . . సేను . . . . . . . దిత్సు . . . .
40. పత్యం ॥

**226**

(A.R. No. B. 271 of 1933)

**Dōkiparṟu, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted before the temple of Pōlēramma near the tank

**Velanāṇḍu : Kulōttuṅgachōḍa Goṅkarāja**

This is dated Śaka 1067, Uttarāyaṇa Saṅkrānti.

Registers the grant of a tank and some land made to the temple of Mahādēva at Dontipaṟu by Gandepu Sivvana, for the merit of the king. Further it records the gift of lands as *brahmapuri* to several brāhmaṇas, on the occasion of the consecration of the deity in the temple by the same donor.

TEXT

1. స్వస్తి శ్రీమన్మహామండలేశ్వర కులో[త్తుం]-
2. గ్గచోడ గొంక్కరాజులకు నాయురా-
3. రోగ్యభివృద్ధిగా సకవరుషంబులు ౧౦౬౭

4. గునేంటి ఉత్తరాయన సంక్రాంతి నిమిత్యము-
5. నం గందెపుసివ్వన దొంతి పత్తి శ్రీమహాదేవర-
6. కు నిందుల చెఱు మహావిబలి అచ్చనలకు నా-
7. చంద్రార్కంముగానిచ్చె ఇ దేవర స్థానపతి నాగిశ్వ-
8. రపండితులకు మల్లికెకుంబెట్టిన వెలిపొలము
9. ఖ ౧ మ్రేకవాసి ఖ ౧ మద్దెలకేతని ఖ ౧ సంకదెవ ఖ ౧
10. దేవి ప . ప్రోలని ఖ ౧ వేనాయకు ఖ ౧
11. ఇదేవర ప్రతిష్టనాడిచ్చిన బ్రహ్మపురి పో-
12. లము సోమిశ్వరభట్ల ఖ 3 ప్రోలియభట్ల ఖ ౨
13. అప్పనభట్ల ఖ ౨ మేడియభట్ల ఖ విత్రిపురేశ్వరు-
14. ఖ ౨ నామనభట్ల ఖ ౨ కుందనభట్ల ఖ ౧ దీనికి
15. నేవ్వరేని విఘ్నమాచరించ్చినవారు గంగ్గెకఱ్ఱం
16. గవిల వధించ్చినవారు వారణాసి వచ్చిన[వారు]
17. స్వదత్తం పరదత్తం వా ఓ(యో)హరేతి వసుంధర సష్టి-
18. వ్వర్షః సహస్రాణి విష్టాయాం జాయతే క్రిమిః

## 227

(A.R. No. B. 272 of 1933)

**Erraguntlapādu, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted opposite to the temple of Vēṇugōpālasvāmi

This is dated Vijaya, Nija-Āshāḍha śu. 11, [Sunday].

Damaged. Records the construction of *nagaru* in the temple of Sōmēśvara at Ayaṁguṇṭalu by Suṅkari Pōta, for the merit of his father Guṇḍi-seṭṭi and his younger brother Gōpanna.

Another inscription engraved on the back side, records the consecration of the goddess Kāmēśvari by Kūnaparāju Mallama on Sunday, ba. 2 of Kārtika of the cyclic year Manmatha.

TEXT

First face

1. విజయ సంవ్వత్సర ని-
2. జ ఆషా[ఢ] శు ౧౧ [ఆ] పుణ్య-
3. కాలమంద్దు అయం గు-
4. ంటల సోమేశ్వర దే[వ]ర-
5. కు కలముతీ స . . య -
6. స్తాయిగాను సుంకరి పో-

7. తండు తమతం(డి గుండ్డిసెట్టి
8. కెన్నింతముండు గోపంనకు -
9. ను పుణ్యముగానగరు
10. గంచెను శ్రీరామచం-
11. (దాయనమః॥

Second Face

12. మంన్మధ సంవ్వ-
13. త్సర కార్తిక బ ౨
14. (అ) కామేస్వరి (ప-
15. తిష్టచెతికున్నప-
16. రాజు మల్లమ . ప-
17. క చం(దార్క స్థా-
18. యి శ్రీశ్రీశ్రీ

## 228

(A.R. No. B. 273 of 1933)

**Gaṇapavaram, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone lying before a private house

Damaged and fragmentary. Mentions Ananda (cyclic year) and seems to record the gift of a garden.

TEXT

Damaged

1. భ్యుదయ శక . . . . .
2. . . . . . . . టి ఆనంద . . . .
3. గో(త్రమ . . . . .
4. డకారా. . . . . . . .
5. . . . . . . . నాధీశ్వరుండ . . . . .
6. . . . . . . . నాందని న . . . . . .
7. తోంట

## 229

(A.R. No. B. 274 of 1933)

**Gaṇapavaram, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone built into the wall of the Paṭṭābhirāmasvāmi temple

Damaged. Seems to refer to the consecration of the temple of Kalyāṇarāya and gift of some land in the year Parīdhāvi. Mentions Reḍḍi Tippa. An inscription on another stone refers to the temples built by Bāpi-Śeṭṭi Peddakagāru of Gārlapāḍu. In characters of the 15th century A.D.

TEXT

Damaged

1. ..... షణంబులు
2. ...... వత్సర మా-
3. ........ చంద్రుండు
4. ..... బ్రాహ్మణం -
5. .... దనాయని ... రెడ్డి తిప్ప-
6. చమలప.. తిమ ఆచం...
7. ... నను పరిధావీ సంవ్వత్స ...
8. కళ్యాణరాయని గుడిక ...
9. .... ల సమప్పించెను శ్రీ శ్రీ శ్రీ

On another stone in the same place

1. గారణపా-
2. టి బాపిశెటి
3. పెద్దకగారు
4. కటించ్చిన దే-
5. వళాలు

**230**

(A.R. No. B. 275 of 1933)

**Guḍipūḍi, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a pillar planted in a street

**Velanāṇḍu : Goṅkarāja**

Damaged. Seems to record a gift of land to the god Kumārasvāmi of Chēbrōlu for the merit of the king.

TEXT

First face

1. శ్రీ గొంకరాజ ...... కు ధమ్మ-
2. ర్థ ......... చేబ్రోలు
3.
4. .. కుమారస్వామి ...
5. కు దీప ...........

Second Face

6. స్వ ............................ ంత్తి-
7. సఫ ...............................
8.
9.
10. దీపా-
11. నికి ................ పులమ .....
12. గు ఖ ౧ దీని ...... ల ఎత్చికొని
13. విడన ............. వలనిదీ-
14. ................... నికిమాచంద్రా-
15. .....................మానెండు
16.

## 231

(A.R. No. B. 276 of 1933)

**Gundlapalle, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted in front of the temple of Mallēśvara 1 1/2 miles from the village

This is dated Śaka 1678, Yuva, Vaiśākha, ba. 5, Wednesday.

Records the construction of a well, a temple for Śiva (Mallēśvara) and temple for Hanumān near the well by Malli-Śeṭṭi, son of Mailavaram Basuvanna of Vichiriśeṭla-gōtra.

TEXT

1. స్వస్తి శ్రీ జయాభ్యు-
2. దయ శాలివాహన శ-
3. కవష౯ంబ్బులు ౧౬౭౮ అ-
4. గునెటి యువనామ సంవ్వ-
5. త్సర వైశాఖ బ ౫ బుధ-
6. వారం॥ విచిరిశెట్ల గో-
7. త్రోద్భవుడైన మైలవర-
8. పు బసువన్న కొమారుడు
9. మల్లిశెట్టి తోవ్వించ్చిన భావి
10. శివాలయం హనుమం-
11. తుని మిద్దె యీ శుభ-
12. దినమంద్దు కూప సంని-

13. ధానమంద్దు మల్లెశ్వరా-
14. ప్ప్రీతంగా చేశిన ప్రతిష్ఠ॥

## 232

(A.R. No. B. 277 of 1933)

**Gundlapalle, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a stone planted in front of the temple of Vīrabhadra

**Qutbshahis of Golkonda : Abdullah Sultān Mahōmanda Pādaśa**

This is dated Śaka 1551, Vibhava, Kārttīka, śu. 15, corresponding to 1629 A.D.

Records the construction of a temple of Vīrabhadra and a terraced temple for Hanumān, a well and a garden in the village of Gundlapalli in Bellamkonda-sīma by a certain Payyāvula Vīrarāghava of the Cherukūri-gōtra, for the merit of his chief Mēdarametla Ayyapa-Nāyaningāru, while Mēdarametla Narasiṁha-Nāyaningāru, son of Ayyapa-Nāyaningāru was administering the *sīma*.

TEXT

1. స్వస్తి శ్రీ జయాభ్యుదయ శా-
2. లివాహన శకవర్షంబులు ౧౫౫౧
3. అగునేటి విభవనామ సంవత్సర
4. కార్తిక శు ౧౫ లు అబ్దుల సుల్తా-
5. ను మహామండపాద గోలకొండ-
6. నుండి. పృథివీసామ్రాజ్యం యెలుచు-
7. డంగాను శ్రీలక్ష్మీనరసింహదా-
8. సులైన తమ్మలూరి గోత్రవు పునూ-
9. రి సింహాకోటలగొంగదాయెలత-
10. ల గుండుగండ రాచూరిదుర్గహ-
11. రణ కొడమనాయకరగండ మన్నె సు-
12. ల్తాన బిరుదాంకితులైన మెడరమెట్ల లిం-
13. గనంగారి పౌత్రులున్ను ఆయ్యపనా-
14. యునింగారి పుత్రులుంన్ను అయన
15. నారసింహనాయునింగారి నా-
16. యంకరానకు నడిచివచ్చె బెల్లంకొం-
17. డసీమలో గుండ్లపల్లి గ్రామానను
18. చెరుకూరి గోత్రోద్భవుండైన పయ్యా-
19. వుల వీరరాఘవుండు తమ యే-
20. లుక మెదరమెట్ల అయ్యపనాయి-

21. నింగారికి పుణ్యంగానున్ను తమ త-
22. ండ్రి రాయపనెనికిన్ని తమతాత పా-
23. పినెనికిన్ని తమ ముత్తాత సెసమనె-
24. నికిన్ని తమతల్లి బసువమ్మకు-
25. న్ను సుకృతంగ్గాను వీరభద్రుని దేవు-
26. ళమున్ను శ్రీ హనుమానులమిద్దె-
27. ను నుయ్యిన్ని వనమున్ను శ్రీరామా-
28. పర్ణంగాను సెయించెను॥ మ-
29. ద్వంశజాః పరమహీపతి వంశజాతా
30. మద్వంశజాః సతతముజ్వల ధర్మ-
31. చితాః మద్ధమర్మమేవ భువి పాలనా-
32. నమాచరంతి। తత్పాదుకద్వయ మహా -
33.

## 233

(A.R. No. B. 278 of 1933)

**Kanṭēpūḍi, Sattenapalle Taluk, Guntur District, Andhra Pradesh**

On a rock before the temple of Mallēśvarasvāmi

This is dated Śaka 1718, Piṅgaḷa, Māgha, śu. 10.

Records the construction of a temple of Śiva and installation of a *liṅga* (brought from Śrīsailam) and also appointment of a Śivabrāhamaṇa for conducting worship. Further he granted one *Kuṅchāla* of land for providing offerings, burning a perpetual lamp and conducting festivals, and the establishment of the temple with the permission of Rāja Mānūru Veṅkaṭaramaṇayya-Rāvu Jamindār.

TEXT

First Face

1. స్వస్తి శ్రీ జయాభ్యుదయ
2. శాలివాహన శకవర్షంబులు ౧౭౧౮
3. అగునేటి పింగ్గళి నామ సంవ్వత్స-
4. ర మాఘ శు ౧౦ లు కూర్రపాడు కం-
5. ట్టెపూడి గ్రామ కరిణికపు మిరాశిదా-
6. లుర్ అయ్యపింగ్గళివారికి కూటస్తుడ-
7. యిన రాజశెఖరుని కొమాళు అయిన-
8. మల్లపరాజు లచ్చిరాజు యల్లమరాజు వీ-
9. రరాజు సదరహిమల్లపరాజు కొమాళ్లు

10. ఆచంన్నకాశప్ప అయ్యపరాజు చినవీ్రా-
11. జు వీరెలోపెద్దవారయిన ఆచంన్నకో-
12. మాళు వెంక్కమరాజు శేషమరాజు
13. కంట్టెపూడిలో శాలివాహనశక-
14. వరషంబ్బులు ౧౭౧౮ అగునేటి పింగ్గ-
15. లినామ సంవ్వత్సర మాఖ శు ౧౦ లు
16. మ॥ కంట్టెపూడిలో గ్రామానకు దక్షిణపు-
17. వయిపున కొండ్డమీదను దేవాలయము కట్టించ్చి
18. శ్రీశైల లింగ్గమూతిౕని ప్రతిష్టచెశి ఆదేవుని
19. కి అచౕకత్వం చాయదక్కు రాజవోలు
20. నంద్ది అనె శివబ్రంహ్మాణ్ని నిలిపి స్వామివా-
21. రికి నైవేద్యాన్ను కుచ్చల భూమి మాన్యం
22. యిచ్చి దీపారాధన సేవలుకు మహారాజశ్రీ
23. రాజామానురు వెంక్కటరమణయ్యరావు జ-
24. మింద్దారుగారి శెలవు ప్రకారం సం-
25. హ్వత్సరం ౧ కి లై ౬ చొప్పున గ్రామశెను-
26. రాలు యిప్పను . . . . . . . . .

Second Face

27. వారిదగ్గె-
28. ర స్వస్తి చపగలందులకు యిప్పించ్చి-
29. నమాన్యములు కం।౦ స్తానాచా-
30. లుౕ ముదిగొండ సాంబ్బంన్నముం-
31. మ్మయగారికి। కం। ౦ పుంన్నావఝుల-
32. పరమంన్నగారికి

Third Face

